క్లుప్తంగా

నీటి సమస్యను పరిష్కరించాలి



రుద్రూర్: మండల కేంద్రంలోని వీరభద్ర కాలనీలో గత 15రోజులుగా నీటి ఎద్దడితో తీవ్ర అవస్థలు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయానికి తరలివెళ్లి ఆందోళన చేశారు. గల్లీలో ఉన్న రెండు బోర్లు పని చేయడం లేదని, వీధి కుళాయిల నుంచి చుక్క నీరు రానందున ఇబ్బందులు పడుతున్నామన్నారు. వెంటనే నీటి సమస్య పరిష్కరించాలని నినాదాలు చేశారు. సమస్యను పరిష్కరిస్తామని జీపీ కార్యదర్శి గంగాధర్ హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. నాయకులు రాజు, గంగా గౌడ్, కృష్ణగౌడ్, రాములు, బాలయ్య, లక్ష్మీ, పార్వతి, విజయ, కళమ్మ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

శ్వాసకోశ వ్యాధులపై అవగాహన



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం శ్వాసకోశ, సీజనల్ వ్యాధులపై ఆరోగ్య కార్యకర్తలకు, ఆశలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండల వైద్యాధికారి ప్రవీణ్, డాక్టర్ స్వాతి పీహెచ్ఎన్ పద్మావతి, హెల్త్ సూపర్‌వైజర్ భాస్కర్ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

ఆర్మూర్‌టౌన్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా జనరల్ సెక్రెటరి ద్యాగోశేఖర్ డిమాండ్ చేశారు. పట్టణంలో సోమవారం బీసీ విద్యార్థి సంఘం విద్యార్థుల సమర శంఖారావం సభకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. త్వరలో జరిగే సభకు విద్యార్థి నాయకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘ జెండాను అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ అధ్యక్షురాలు చంద్రకళ ఆవిష్కరించారు. మండల కన్వీనర్ కుతాడి ఎల్లయ్య, మండల కార్యదర్శి గోదావరి, అరుణ, లక్ష్మీ, జగదాంబ, భారతి తదితరులు పాల్గొన్నారు.

కబ్జా స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి



రుద్రూర్: ఇరిగేషన్ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, స్థలాన్ని ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం కోటగిరి తహసీల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు దుబాస్ రాములు, విఠల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల ధర్నా



వర్ని: ఒప్పందం ప్రకారం తమకు పెంచిన కూలీ రేట్లను చెల్లించాలని బీడీ కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం మోస్రాలోని దేశాయి బీడీ సెంటర్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని యాజమాన్యానికి అందజేశారు. వేతనాలు సక్రమంగా చెల్లిస్తూ, వేయి బీడీలకు సరిపడా తూనీకాకు ఇవ్వాలని, కార్మికుల శ్రమదోపిడిని నిలిపివేయాలని, వేధించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. టీయూసీఐ నాయకులు మల్లేష్, రాజేశ్వర్, మహబూబ్, ఇర్షద్, నాగమణి, పద్మ, కళ్యాణి, గంగమణి, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

కేజ్‌వీల్స్‌తో దెబ్బతింటున్న రోడ్లు

- అధికారుల హెచ్చరికలను పట్టించుకోని ట్రాక్టర్ల యజమానులు



కేజ్‌వీల్స్ నడపడంతో దెబ్బతిన్న ధర్మోరా-శెట్‌పల్లి రోడ్డు

మోర్తాడ్: కేజీవీల్స్ అమర్చిన ట్రాక్టర్లను రోడ్లపై నడిపితే జరిమానా విధిస్తామని అధికార యంత్రాంగం చేసిన హెచ్చరికలు లెక్కలేకుండా పోయాయి. నిఘా ఉన్న ప్రాంతాల్లో ట్రాక్టర్లను రోడ్లపై తింపడం లేదు.నిఘా లేనిచోట మాత్రం యథేచ్ఛగా ట్రాక్టర్లను కేజ్‌వీల్స్‌తోనే తింపుతున్నారు. ఫలితంగా రోడ్లు ధ్వంసమవుతున్నాయి.పల్లె ప్రాంతాల్లోని రోడ్లు పూర్తిగా దెబ్బతింటున్నా ట్రాక్టర్ల యజమానులు మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం వరినాట్లు వేసే సీజన్ కావడంతో కేజ్‌వీల్స్ ఉన్న ట్రాక్టర్లను నిర్విరామంగా నడిపిస్తున్నారు.రోడ్లను దెబ్బతినకుండా కాపాడేందుకు కేజ్‌వీల్స్ ఉన్న ట్రాక్టర్లను తరలించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు ప్రతి సీజన్‌లో సూచిస్తున్నారు. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్,రెవెన్యూ,పోలీసుల యంత్రాంగాలు సమష్టిగా రోడ్ల పరిరక్షణకు నడుం బిగించినా ట్రాక్టర్ల యజమానులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మోర్తాడ్, కమ్మర్‌పల్లి, భీమ్‌గల్, బాల్కొండ, వేల్పూర్, సహా పలు మండలాల్లోని అనేక ప్రాంతాల్లోని రోడ్లు కేజీవీల్స్ నడపడం వల్ల ధ్వంసమయ్యాయి. ఇకనైనా గ్రామ కమిటీలు చొరవ తీసుకుని కేజీవీల్స్‌తో నడిపే ట్రాక్టర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకొని రోడ్లు దెబ్బతినకుండా చూడాలని బాధ్యత ఎంతైనా ఉంది.

ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి



బోధన్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ చందర్‌రాథోడ్



ఆర్మూర్‌లో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై మహేష్

బోధన్ టౌన్(బోధన్): విద్యార్థులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఆయన విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. వాహనాలు నడిపే సమయంలో ప్రతిఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వెల్లడించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎడపల్లి మండలంలో..

ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేట గ్రామంలోని సీటీసీ సెంటర్‌లో ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు ట్రాఫిక్ నిబంధనలపై ట్రాఫిక్ సీఐ ప్రసాద్ అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత మహోత్సవాలు పురస్కరించుకుని కళాజాత బృందం పాటల ద్వారా అవగాహన కల్పించారు.

ఆర్మూర్ పట్టణంలో..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో సోమవారం రోడ్డు భద్రతపై ప్రయాణికులకు ఎస్సై మహేష్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. కారులో ప్రయాణించే వారు సీట్ బెల్టు ధరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు.

సమాచారం..

నేడు బోధన్‌లో కరెంట్ కోత

బోధన్: పట్టణంలోని చెక్కి క్యాంప్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు విద్యుత్ శాఖ పట్టణ ఏఇ-1 నాయిని కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ కాలనీ, గంజ్‌మెయిన్ రోడ్, వీక్లి మార్కెట్ రోడ్, బోధన్ పోలీస్ స్టేషన్ ఏరియా, శర్బతీ కెనాల్ ఏరియాల్లో నేడు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కరెంట్ కోత ఉంటుందని తెలిపారు.

సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

ఆర్మూర్‌టౌన్: సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రజల రవాణ సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ, జిల్లా రీజియన్ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్మూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9 నుంచి 12 వరకు అలా గే 16 నుంచి 20 వరకు ఆర్మూర్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రత్యేక బస్సుల కోసం ఆర్మూర్ ఆర్టీసీ డిపో 7382843133ను సంప్రదించాలన్నారు.

10న రేషన్ బియ్యం వేలం

వేల్పూర్: సీజ్ చేసిన 1470.20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఈనెల 10వ తేదీన తహసీల్ కార్యాలయం ఆవరణలో వేలం వేయనున్నట్లు తహసీల్దార్ సంతోష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వ్యక్తులు నిర్దేశిత రుసుమును డీడీ రూపంలో చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన సూచించారు.

క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



ఆర్మూరటౌన్: పట్టణంలోని విద్యుత్‌శాఖ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలో సోమవారం టీఈఈ 1104 యూనియన్ క్యాలెండర్, డైరీని డీఈ రాజేశ్వర్‌రావు ఆవిష్కరించారు. యూనియన్ ప్రతినిధులు సంజీవ్, నరేందర్ నాయక్, ప్రదీప్, గంగారం, సురేష్‌బాబు, గంగారాం షకీల్ ఉన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో..



వేల్పూర్: వేల్పూర్‌లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) క్యాలెండర్, డైరీని ఎంఈవో రేణుక ఆవిష్కరించారు. రమేశ్, మల్లేష్, లింబగిరిస్వామి, వరలక్ష్మీ పాల్గొన్నారు.

విద్యార్థులకు శ్లోకాల పోటీలు



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని కేదారీశ్వర ఆశ్రమంలో సోమవారం వెల్మల్ బాలాజీ సత్సంగ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శ్లోకాల పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మంగిరాములు మహారాజ్ బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. కృష్ణకుమార్ గుప్తా, న్యాయ నిర్ణేతలు శ్రీనివాసరావు, సుదర్శన్, రాజేశ్వర శర్మ, సురేఖ ఉన్నారు.

క్యాన్సర్ వైద్య శిబిరం

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని కేదారీశ్వర ఆశ్రమంలో సోమవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కృష్ణ ఇన్‌స్టిట్యూట్ వారి నేతృత్వంలో క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు వైద్య పరీక్షలు జరిపారు. క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్ ఎల్లమ్మ ఆలయంలో సోమవారం ఆర్మూర్ మండల గౌడ యువజన సంఘ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మోసంపల్లి ఉదయ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా నరేందర్‌గౌడ్, మురళిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా తిరుపతిగౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి గౌడ సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

రైతు భరోసాలో కోతలు విధించొద్దు

బాల్కొండ: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రైతులకు అందించే రైతు భరోసాలో కోతలు విధించవద్దని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం బాల్కొండ, మెండోరా మండల కేంద్రాల్లో నిరసన తెలిపారు. రైతులకు ఎకరానికి 15వేలు రైతు భరోసా అందిస్తామంటు ఎన్నికల్లో చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తుతం రూ.12వేలు ఇస్తామనడం సరికాదన్నారు. అనంతరం ఆయా మండలాల తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. బద్దం ప్రవీణ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వేల్పూర్: రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను తగ్గించి రూ.12వేలు ప్రకటించడంపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు వారు స్థానిక తహసీల్దార్ ఆఫీసు ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సంతోష్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నియామకం

బోధన్: యూఎస్ఎఫ్ఐ బోధన్ డివిజన్ ఉపాధ్యక్షుడిగా కిరణ్, సహాయ కార్యదర్శులు సాయి, నరసింహను నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది సూర్తి తెలిపారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో కొత్తగా డివిజన్ ప్రతినిధులను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. బలమైన విద్యార్థి ఉద్యమాలను నిర్మించేందుకు సంఘ నిర్మాణ విస్తరణను చేపట్టినట్లు తెలిపారు.

దీపాదాస్ మున్షీకి ఘన స్వాగతం



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం మామిడిపల్లి వద్ద టీపీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ పార్టీ ఇన్‌చార్జి దీపదాస్ మున్షీకి ఆర్మూర్ నాయకులు సోమవారం ఘన స్వాగతం పలికారు. నిర్మల్ జిల్లాకు వెళ్తున్న వారికి నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, అయ్యప్ప శ్రీనివాస్, పవన్ పండిత్ ఉన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

నందిపేట్(ఆర్మూర్): రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వారు నందిపేట మండల డిప్యూటీ తహసీల్దార్ వసంతరావుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు గంగాదర్, బైన చిన్నమల్లయ్య, అనంతరావు పాల్గొన్నారు.

సంక్షిప్తం

అంకాపూర్‌లో 'స్వచ్ఛ భారత్'

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో సోమవారం గంగాదేవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ భారత్' కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా గ్రామంలోని రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. యూత్ ప్రతినిధులు వినోద్ రెడ్డి, భాజన్న, సంజీవ్, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియా యూనివర్సిటీ టోర్నీకి ఎంపిక

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం మగ్గిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు కీర్తి, నవీన సౌత్ ఇండియా యూనివర్సిటీ టోర్నమెంట్‌కు ఎంపికయినట్లు పాఠశాల పీడీ మధు సోమవారం తెలిపారు. త్వరలో చెన్నైలో జరుగనున్న పోటీల్లో వారు ఓయూ తరపున ఆడనున్నట్లు తెలిపారు.

11న మాధవరావు సంస్మరణ సభ

ఆర్మూర్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్టలో ఈనెల 11న మానవ హక్కుల వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మధవరావు సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు భూమన్న, జిల్లా అధ్యక్షుడు సూర్యశివాజీ అన్నారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సభను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. జేపీ గంగాధర్, జిల్లా నాయకులు లక్ష్మీ, మన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేట, పోచారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం వర్ధ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. సంస్థ ప్రతినిధి రజిత, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

వేల్పూర్: మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో బంగాళి రవి ఇటీవల గుండెపోటుతో మరణించాడు. దీంతో బాధిత కుటుంబానికి బజాజ్ ఆలియాంజ్ నిఖిల్ రూ. 20వేలు, పచ్చలనడ్కుడ గ్రామస్తులు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు.

పాఠశాలకు సౌండ్ సిస్టమ్ వితరణ



కమ్మరపల్లి: మండలంలోని చౌట్‌పల్లి ఉన్నత పాఠశాలకు సోమవారం పలువురు దాతలు రూ. 35వేల విలువ చేసే సౌండ్ సిస్టమ్‌ను వితరణ చేశారు. దాతలు నాగరాజు, రాకేష్, తిరుమలేష్, నరేష్, పోషన్న, రాజేశ్వర్, గజానంద్‌ను ఎంఈఓ ఆంధ్రయ్య అభినందించారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి భూమిపూజ

కమ్మర్‌పల్లి: మండలంలోని నాగాపూర్‌లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టే సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి ఏఎంసీ చైర్మన్ నర్సయ్య సోమవారం భూమిపూజ చేశారు. ఎంపీడీవో రాజశ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంకెట రవి, నాయకులు బుచ్చి మల్లయ్య, మారయ్య ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల వితరణ

బోధన్: పట్టణంలోని తట్టికోట కాలనీ అంగన్‌వాడీ కేంద్రానికి సోమవారం తట్టికోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లలిత తన సొంత డబ్బులు వెచ్చించి కుర్చీలు, పిల్లలకు పలకలు అందించారు. అంగన్‌వాడీ టీచర్ శారద, పాల్గొన్నారు.

సామాజిక సేవకుడికి సన్మానం

ఆర్మూర్‌టౌన్: సామాజిక సేవ రంగంలో జాతీయ స్థాయిలో పుడమి రత్న విశిష్ట సేవా పురస్కారం అందుకున్న ఆర్మూర్‌కు చెందిన పట్వారి తులసి కుమార్‌ను సోమవారం ఆర్మూర్ పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు సత్కారించారు. సంఘ సభ్యులు జిందం నరహరి, భాస్కర్, యగ్నేష్, పట్వారి గోపి కృష్ణ, బాల సరస్వతి తదితరులు పాల్గొన్నారు

ఈజీఎస్ సామాజిక తనిఖీ

బాల్కొండ: మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం నుంచి ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రారంభమైంది. గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో వీఎస్ఏలు తిరుగుతు తనిఖీలు నిర్వహించారు. ఈ నెల 9 వరకు గ్రామాల్లో తనిఖీలు జరుగుతాయని ఏపీవో ఇందిరా తెలిపారు. 10న మండల కేంద్రంలో ప్రజావేదిక నిర్వహిస్తామన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కృషి



బాల్కొండలో సీఎం రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



సాటాపూర్ గ్రామంలో..

బాల్కొండ: రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ రెడ్డి అన్నారు. భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేలు అందించే కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సోమవారం మండల కేంద్రంలో సీఎం రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అంతకుముందు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

రెంజల్ మండలంలో..

రెంజల్(బోధన్):మండలంలోని సాటాపూర్ గ్రామంలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మొబిన్‌ఖాన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా పనిచేస్తుందని వివరించారు. ఇందిరమ్మ రైతు భరోసాను రూ.12వేలతోపాటు భూమిలేని పేదలకు సంవత్సరానికి రూ. 12వేలను అందించనున్నట్లు వివరించారు. నాయకులు సాయారెడ్డి, సాయిబాబాగౌడ్, కుర్మె శ్రీనివాస్, జావీద్, పోచయ్య, కార్తీక్, కిరణ్, ఆసాని అనీల్, మోహన్, గయాస్, రాంచందర్, అగ్గు వెంకటి, ఖుద్దూస్, సద్దాం, అబ్బు పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్

ఆర్మూర్:స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 23శాతం ఉన్న రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ ఇచ్చిన మాటను నెరవేర్చాలని జిల్లా బీజేపీ ఓబీసీమోర్చా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్ అన్నారు. ఆర్మూర్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్‌ను అధికారంలోకి రాగానే విస్మరించిందన్నారు. బీసీ కులగణన జరిగి రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు నివేదిక అందజేయలేదన్నారు. బీసీలు 100శాతం ఉంటే అంతే శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బీసీ కమిషన్‌కు వినతి పత్రం ఇచ్చామన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. అలాగే మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అంజేస్తామన్నారు. నాయకులు సుదర్శన్, యాదగిరి, ఆకుల శీను, మందుల బాలు, విగ్నేష్, గంగోని వినోద్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



పోతంగల్‌లో మాట్లాడుతున్న నాయకులు

హామీలను అమలు చేయాలి

రుద్రూర్: కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి సిరిగంధం మక్కయ్య డిమాండ్ చేశారు.పోతంగల్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలను నిర్లక్ష్యం చేస్తే ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నుంయి ఉద్యమం చేపట్టి న్యాయం జరిగే వరకు పోరాడుతామని హెచ్చరించారు.నాయకులు బజరంగ్, హరి, గోవింద్, శంకర్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్టపై గల శివాలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నందీశ్వర మహరాజ్ ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు, అన్నదానం స్వీకరించారు.



ఆలయ కమిటీ సభ్యులు సుమన్, పీసీ గంగారెడ్డి, కొడిగెల మల్లయ్య, చరణ్‌రెడ్డి, నరేష్, రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	క్రావెన్ ది హంటర్ (తెలుగు)-12.10, 6.35, 9.30; బేబిజాన్(హిందీ) - 3.05
స్క్రీన్-2	మార్కో (తెలుగు) - 10.00, 1.05 7.05, 10.10; మ్యాక్స్ (తెలుగు) - 4.10
స్క్రీన్-3	పుష్ప-2 (తెలుగు) - 12.00; ముఫాసా (తెలుగు) - 4.25, 7.15 10.05
స్క్రీన్-4	ముఫాసా (తెలుగు) - 10.45; పుష్ప2 - 1.35, 6.00, 10.25

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా పిషియన్)

స్క్రీన్-1	మాక్స్ (తెలుగు)-10.20 10.40 పై (తెలుగు) - 12.55; మార్కో (తెలుగు) - 4.05; పుష్ప-2 (తెలుగు)-6.55
స్క్రీన్-2	ముఫాసా(తెలుగు)3డీ-10.35; మాక్స్ (తెలుగు) - 1.05; పుష్ప-2 (తెలుగు) - 3.45; మార్కో -7.40, 10.35
స్క్రీన్-3	పుష్ప-2(తెలుగు)-1.05 9.50 ముఫాసా 3డీ- 5.00, 7.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2 (తెలుగు) - 10.20, 2.45; మార్కో (తెలుగు) - 7.10; ముఫాసా (3డీ ఇంగ్లీష్) - 10.15
స్క్రీన్-2	ముఫాసా (3డీ తెలుగు) -11.00, 1.50, 4.40, 7.30; పుష్ప-2 (హిందీ) - 10.20
స్క్రీన్-3	మార్కో (తెలుగు) - 11.05; పుష్ప-2 (హిందీ) - 2.10; పుష్ప-2 (తెలుగు) - 6.15; బేబిజాన్ (హిందీ) - 10.40
స్క్రీన్-4	క్రావెన్ ది హంటర్(తెలుగు) - 11.00 7.55; క్రావెన్ ది హంటర్ (ఇంగ్లీష్) - 5.00; మార్కో(తెలుగు) - 1.55, 10.50
లలితామహల్	యుఐ (తెలుగు) - 11.15, 2.15; విడుదల2 (తెలుగు) - 6.15,9.15
దేవి	మార్కో-11.00 2.15 6.10 10.10
నటరాజ్	మ్యాక్స్ (తెలుగు) - 2.00, 9.00; క్రావెన్ ది హంటర్(తెలుగు)- 11.00 6.00
విజయ్	పుష్ప-2 (తెలుగు) - 10.30, 2.15, 6.10, 10.05

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,400	వెండి(కిలో)	93,000
22 క్యారెట్స్	73,260	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని మారంపల్లి గ్రామానికి చెందిన అడ్డి గంగయ్యకు మంజూరైన రూ.17వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిసెర భూమేశ్ రెడ్డి సోమవారం అందజేశారు. పలు గ్రామాల బాధితులకు సైతం సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందించినట్లు ఆయన తెలిపారు. పార్టీ నాయకులు ఉన్నారు.